Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 125 | హైదరాబాద్ | శుక్రవారం 27 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



ఆరోగ్యశ్రీలో

## కొత్తగా కాంగ్రెస్ చేసిందేమీ లేదు

ఆ ప్రభుత్వం వచ్చాకే కాయిలు పెరిగాయి

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా చేసిందేమీ లేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ఈ పథకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం సభను తప్పు దోవ పట్టించేలా ఉందన్నారు. గురువారం శాసన సభ లాబీలో ఆయన మీడియాతో మాట్లాడా రు. 2014 జూన్ 2న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో వచ్చే నాటికి ఆరోగ్యశ్రీ పథకానికి నెలకు రూ.32 కోట్లు ఖర్చు అవుతుండగా, 2023 నాటికి రూ.68 కోట్లకు చేరిందని చెప్పారు. ప్రస్తుతం నెలకు రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్తోందని, దీన్నిబట్టి చూస్తే ఆరోగ్యశ్రీపై చేస్తున్న ఖర్చులో సహజ పెరుగుదల మాత్రమే ఉందని, కొత్తగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి

- మిగతా 2వ పేజీలో

రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిల వల్ల ప్రైవేటు ఆసుపత్రులు మూత పడుతున్నాయని, పేదల వైద్యంపై ప్రభావం పడుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బకాయిలు భారాస ప్రభుత్వ పుణ్యమే. వారి హయాంలో ఆరోగ్యశ్రీకి చెల్లింపులు సరిగా జరపలేదు. మేం అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వ బకాయిలు రూ.600.27 కోట్లు ఉన్నాయి. అందులో ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు దవాఖానాలకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయి. మేం ఆ భారాన్ని మోస్తూనే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. ఈ పథకానికి ఇప్పటి వరకు రూ.2408.51 కోట్లు చెల్లించాం. భారాస ప్రభుత్వం నెలకు 52 కోట్లు ఖర్చు చేస్తే.. మా సర్కారు ప్రతి నెలా 89 కోట్లు వెచ్చిస్తోంది.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# విద్య.. వైద్యానికి నిధుల్లో కోత పెట్టం

అవసరమైతే మరిన్ని నిధులిస్తాం

గత 27 నెలల్లో పేదల చికిత్సలకు రూ.4,500 కోట్లు వెచ్చించాం

ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం

వైద్యాధికారులపై పరిపాలన భారం లేకుండా చూస్తామని వెల్లడి

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

మార్చి 26 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని.. వాటికి ఒక్క రూపాయి కూడా కోత విధించబోమని, అవసరమైతే మరిన్ని నిధులిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. గత 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. ఆరోగ్యశ్రీకి బకాయిల సమస్య గత ప్రభుత్వ నిర్వాకమేనని, వాటిని చెల్లిస్తూనే ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వైద్యరంగంలో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, శాఖలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని.. సూపరింటెండెంట్‌లు, ఇతర అధికారులపై పరిపాలన భారం లేకుండా చేస్తామన్నారు. విదేశాల్లో ఉన్న మన వైద్యుల సేవలను రాష్ట్రంలో వినియోగించుకుంటామని తెలిపారు. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వైద్య ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో సీఎం

- మిగతా 2వ పేజీలో



## నేడు సీఎంలతో మోదీ వర్చువల్ భేటీ

రాష్ట్రాల సన్నద్ధత, ప్రణాళికలపై ప్రధాని సమీక్ష

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్‌గా సమావేశం కాబోతున్నారు. పశ్చిమాసియా యుద్ధం, తాజా పరిణామాల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల సన్నద్ధత, ప్రణాళికలను ఆయన సమీక్షిస్తారు. ప్రస్తుత సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి కేంద్రం, రాష్ట్రాలు 'టీమ్ ఇండియా'గా కలిసికట్టుగా పని చేయాలని ప్రధాని మోదీ ఇప్పటికే పిలుపునిచ్చిన

- మిగతా 2వ పేజీలో



## ఇక భీకర యుద్ధమే!

చర్చలపై అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్టంభన

పశ్చిమాసియాకు అమెరికా నౌకలు, జవాన్లు

హార్మూజ్ జలసంధిపై పట్టు బిగించిన ఇరాన్

విదేశీ నౌకల నుంచి టోల్ రుసుము వసూలు

పశ్చిమాసియాలో 27వ రోజుకు దాడులు, ప్రతిదాడులు

ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ అలీ రెజా తంగ్సిరి మృతి

-2లో



బఫర్ జోన్ 50 మీటర్లు అయితే

## 5 కి.మీ.ల పరిధిలో భూసేకరణ ఎందుకు?

బఫర్ జోన్‌లోని మంత్రుల ఇళ్లను వదిలేసి పేదల ఇళ్లు కూల్చుతున్నారు

బడ్జెట్ పద్దులపై చర్చలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి కేటీఆర్

ఆరోపణలను తోసిపుచ్చిన శ్రీధర్‌బాబు

హైదరాబాద్: మూసీ అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధంగా ఉంటే శాసనసభ ముందు ఉంచాలని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. బడ్జెట్ పద్దులపై గురువారం అర్ధరాత్రి శాసనసభలో నిర్వహించిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు డీపీఆర్ ఉందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొనడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు వ్యయం రూ.1.5 లక్షల కోట్లు ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించగా, తొలి విడత ప్రాజెక్టు వ్యయం రూ.6–7వేల కోట్లుగా మంత్రి శ్రీధర్‌బాబు ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు. ప్రాజెక్టు వ్యయం రూ.లక్షన్నర కోట్లు అని సీఎం నాలుగుసార్లు ప్రకటించారని, మంత్రి శ్రీధర్‌బాబు డీపీఆర్‌ను సభలో పెట్టకుండా

- మిగతా 2వ పేజీలో



## ఘోర బస్సు ప్రమాదం

28 మందికి గాయాలు.. మృతుల్లో 5 నెలల చిన్నారి

బతుకుదెరువుకు తెలంగాణ వచ్చి స్వగ్రామాలకు వెళ్తూ 8 మంది మృతి

కొడుకును కిటికీలోంచి తోసి, తల్లి మృతి

ఏపీలోని మర్కాపురం జిల్లా రాయవరం పలకల క్వారీల వద్ద ఘటన

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం మోదీ, సీఎంలు చంద్రబాబు, రేవంత్

మార్చి 26 (ప్రజాతీర్పు)

ఏపీలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఏపీలోని పలు ప్రాంతాల నుంచి తెలంగాణలో ని జగిత్యాల జిల్లా, నిర్మల్ జిల్లాకు బతుకుదెరువు కోసం వచ్చిన ప్రజలు బుధవారం సాయంత్రం 5.30 గంటలకు

- మిగతా 2వ పేజీలో

అమెరికా- ఇరాన్ యుద్ధం ప్రభావం మనదేశంలోని చాలా రంగాలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత అంటూ ప్రజలు నానా తిప్పలూ పడుతుండగా..

## వేసవిలో బీర్ల కొరత!



గ్యాస్ కొరతతో బీరు సీసాల ఉత్పత్తికి అంతరాయం

అల్యూమినియం దిగుమతుల్లో సమస్యతో క్యాన్ల ఉత్పత్తికీ సెగ

న్యూఢిల్లీ, మార్చి26: అమెరికా– ఇరాన్ యుద్ధం ప్రభావం మనదేశంలోని చాలా రంగాలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత అంటూ ప్రజలు నానా తిప్పలూ

- మిగతా 2వ పేజీలో



## చిన్నారులకు నాణ్యమైన విద్య

పోషకాహారం అందించేలా ప్రత్యేక చర్యలు

సమగ్ర మానవాభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సీఎంతో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ భేటీ

మార్చి 26 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర శాసనమండలి హాలులో సీఎంతో గురువారం ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. తెలంగాణలో 0–10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారలోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్య లోపాలకు సంబంధించి పలు నివేదికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి కార్తీక్ మురళీధరన్ తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారలోపంతో భవిష్యత్‌లో పిల్లల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలు.. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను వివరించారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని

- మిగతా 2వ పేజీలో

## ఆరోగ్యశ్రీలో కొత్తగా కాంగ్రెస్ చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన తర్వాతే ఆసుపత్రులకు బకాయిలు పెరిగాయన్నారు. ఆస్పత్రుల నిర్మాణం, సీఎంఆర్ఎఫ్ విషయంలో వాస్తవాలు వివరించేందుకు తమకు సభలో అనుమతి ఇవ్వడం లేదని హరీశ్‌రావు అన్నారు.

### వాయిదా తీర్మానాలు తిరస్కరణ

రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన పలు వాయిదా తీర్మానాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తిరస్కరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్‌లోలో రూ.20 వేల కోట్లు ఖర్చు పెడతామంటూ కాంగ్రెస్ ఇచ్చిన హామీపై చర్చించాలని కోరుతూ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ వాయిదా తీర్మానం ఇచ్చారు. రాష్ట్రంలో యువత డ్రగ్స్ బారిన పడటంపై చర్చించాలంటూ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, జవహర్‌లాల్ హౌసింగ్ సొసైటీ తదితర అంశాలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వా యిదా తీర్మానం ఇచ్చారు. వీటన్నిటినీ స్పీకర్ తిరస్కరించారు. ఈ మేరకు సభలో ప్రకటన చేశారు.

## బఫర్ జోన్ 50 మీటర్లు అయితే 5 కి.మీ.ల పరిధిలో భూసేకరణ ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

దాచిపెడుతున్నారని ఆరోపించారు. డీపీఆర్ విలువ రూ.50 వేల కోట్లు ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు అని చెప్పి 5 కిలోమీటర్ల అవతల వరకు భూముల సేకరణకు ఎందుకు నోటీసులు ఇస్తున్నారు అని నిలదీశారు. చట్టం అంటే పేదలకు భూతం..పెద్దలకు వరం అన్న రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ..బఫర్ జోన్‌లో ఉన్న మంత్రుల ఇళ్లను వదిలేసి పేదల ఇళ్లను కూల్చుతా అంటోందని ఆరోపించారు. శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో రైలు ప్రాజెక్టును రద్దు చేసి నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ సీఎఫ్ఓను అరెస్టు చేస్తామని బెదిరించారని తప్పుబట్టారు. ఎల్అండ్‌టీ పైన, ఆ సంస్థ కట్టిన మేడిగడ్డ బరాజ్‌పైన కక్ష గట్టారని విమర్శించారు. ఎల్అండ్‌టీకి లీజు మీద ఇచ్చిన 280 ఎకరాల స్థలంపై కొందరు పెద్దలు కన్నేసి ఈ పనులు చేశారని ఆరోపించారు. ఫార్మా సిటీకి బీఆర్ఎస్ ప్రభుత్వం 14 వేల ఎకరాలను మాత్రమే సేకరించగా, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు మంత్రి శ్రీధర్ ప్రకటించడాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. మిగిలిన 16 వేల ఎకరాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. కేటీఆర్ ఆరోపణలను మంత్రి శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. మూసీ ప్రాజెక్టు డీపీఆర్‌ను సిద్ధం చేసి ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వెట్టింగ్ కోసం సమర్పించామని, వెట్టింగ్ పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో బహిరంగపరుస్తామన్నారు. పద్దులపై చర్చిస్తుంటే ఆటల పోటీలా? అత్యంత కీలకమైన పద్దులపై అసెంబ్లీలోచర్చలు జరుగుతున్న తరుణంలో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. అసెంబ్లీ లాబీల్లో విలేకరులతో ఆయన మాటాడారు. ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వద్ద ఎలాంటి సమాధానం లేదని ఎద్దేవా చేశారు.

## నేడు సీఎంలతో మోదీ వర్చువల్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయంపై ముఖ్యమంత్రులతో మోదీ చర్చించనున్నట్లు సమాచారం. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత అన్ని రాష్ట్రాల సీఎంతో ప్రధానమంత్రి భేటీ అవుతుండడం ఇదే మొదటిసారి. అయితే, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఈ భేటీ నుంచి మినహాయించారు. అక్కడ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండడమే ఇందుకు కారణం. ఎన్నికలు జరుగుతున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర కేబినెట్ సెక్రెటేరియట్ ప్రత్యేకంగా సమావేశం కానుంది.



## చిన్నారులకు నాణ్యమైన విద్య

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు సీఎం వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. దీంతో 'పోషణ సఖి' పేరుతో నియమించేందుకు అవకాశముందని అధికారులు తెలిపారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్)' పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం.. అధికారులకు సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, సీఎస్ కె.రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళికశాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో బీర్ల కొరత!

(మొదటి పేజీ తరువాయి)

పడుతుండగా.. త్వరలో బీర్లకు కూడా తీవ్రమైన కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశంలో వేసవి కాలంలో బీర్లకు అత్యధిక డిమాండ్ ఉంటుంది. సరిగ్గా ఇదే సమయంలో వాటికి కొరత రాబోతోందని మద్యం తయారీ కంపెనీలు అంటున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడి నుంచి మనదేశానికి సహజవాయువు సరఫరా చాలావరకు తగ్గిపోయింది. బీరు సీసాలు తయారు చేసే కంపెనీలు చాలావరకు గ్యాస్‌తోనే నడుస్తున్నాయి. ఇప్పుడు ఆ కంపెనీలకు గ్యాస్ కొరత ఏర్పడటంతో ఉత్పత్తిని తగ్గించటమో, తాత్కాలికంగా నిలిపేయటమో చేస్తున్నాయి.

గ్యాస్ కొరత కారణంగా 40 శాతం ఉత్పత్తిని తగ్గించినట్లు ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందిన ఫైన్ ఆర్ట్ గ్లాస్ వర్క్స్ కంపెనీ సీఈవో నితిన్ అగర్వాల్ తెలిపారు. ఈ సంస్థ పలు మద్యం కంపెనీలకు బీరు సీసాలు సరఫరా చేస్తోంది. శీతల పానీయాలు (జ్యూసులు), కెచ్‌పల ప్యాకేజింగ్ సీసాల ఉత్పత్తిని కూడా తగ్గించినట్లు తెలిపారు. ఉత్పత్తివ్యయం పెరగటంతో సీసాల ధరలను కూడా 17-18 శాతం పెంచినట్లు వెల్లడించారు. బీరును అల్యూమినియం క్యాన్లలో కూడా విక్రయిస్తుంటారు. ఇప్పుడు అల్యూమినియం దిగుమతుల్లోనూ ఇబ్బందులు తలెత్తటంతో వాటి ఉత్పత్తి కూడా ప్రభావితం అవుతోందని అంటున్నారు.

# నిధుల్లో కోత పెట్టం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తామన్నారు. "రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిల వల్ల ప్రైవేటు ఆసుపత్రులు మూత పడుతున్నాయని, పేదల వైద్యంపై ప్రభావం పడుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బకాయిలు భారాస ప్రభుత్వ పుణ్యమే. వారి హయాంలో ఆరోగ్యశ్రీకి చెల్లింపులు సరిగా జరపలేదు. మేం అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వ బకాయిలు రూ.600.27 కోట్లున్నాయి. అందులో ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు దవాఖానాలకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయి. మేం ఆ భారాన్ని మోస్తూనే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. ఈ పథకానికి ఇప్పటి వరకు రూ.2408.51 కోట్లు చెల్లించాం. భారాస ప్రభుత్వం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. మా సర్కారు ప్రతి నెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోంది. ప్రస్తుతం ఉన్న బకాయిలు రూ.727 కోట్లే. ఇందులో ప్రైవేటు ఆసుపత్రులకు చెల్లించాల్సినవి తక్కువే. ఈ పథకం కింద వైద్యం చేయించుకునే రోగుల సంఖ్య పెరిగింది. గతంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల విషయంలో అనేక అవకతవకలు జరిగాయి. కొంత మంది దుర్వినియోగం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు విధానం చేపట్టాం. దీని వల్ల అక్రమాలకు అవకాశం లేకుండా పోయింది. సీఎం సహాయ నిధి కింద రూ.2,046 కోట్లకు సంబంధించి చెక్కులు ఇచ్చాం.

### కొత్తగా 10 వేల పడకలు..

రాష్ట్రంలో 35 వైద్య కళాశాలలున్నాయి. బోధనాసుపత్రులకేమో రోగులు రావడం లేదు.. అదేసమయంలో పేదలు వైద్యం కోసం వెళ్లే చోట సరైన డాక్టర్లు లేరు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ రోగులను బోధనాసుపత్రులకు పంపించే ఆలోచన చేస్తున్నాం. అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ టిమ్స్‌లు, వరంగల్ ఆసుపత్రిని ప్రత్యేక కేటగిరీగా మారుస్తున్నాం. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3,000 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాన్ని నిర్మిస్తున్నాం. రోగుల కోసం అదనంగా 10 వేల పడకలు అందుబాటులోకి తెస్తాం. వాటికి ఆరోగ్యశ్రీతోపాటు సీఎంఆర్ఎఫ్ నిధులు ఇస్తాం. బోధనాసుపత్రుల్లో సర్జరీలు చేసే వైద్య నిపుణులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తాం. ఈ చర్యలతో ఆసుపత్రుల నిర్వహణ మెరుగుపడుతుంది. సూపరింటెండెంట్లకు పాలనా వ్యవహారాలు సమస్యగా మారాయి. ఆ బాధ్యతలను గ్రూప్-1 అధికారులకు ఇవ్వాలనుకుంటున్నాం. రాష్ట్రంలో కోటీ 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా ఇవ్వబోతున్నాం. మన వాళ్లు వేల మంది వైద్యులు విదేశాల్లో పనిచేస్తున్నారు. వారి కోసం ప్రత్యేకంగా వైద్యఆరోగ్యశాఖలో వెబ్‌సైట్ అభివృద్ధి చేస్తున్నాం.. మన ప్రాంతానికి వాళ్లు వచ్చినప్పుడు ఇక్కడ ఆసుపత్రుల్లో సేవలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంజినీర్ అయినప్పటికీ పేదల కష్టాలపై అవగాహనతో సామాజిక వైద్యుడిగా సేవలందిస్తున్నారు. రోజూ వైద్య ఆరోగ్య విభాగాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయి. గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ వస్తున్నాం. మా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఇక భీకర యుద్ధమే!

దుబాయ్/టెహ్రాన్: పశ్చిమాసియా యుద్ధంమరింత తీవ్రతరమయ్యే సూచనలు కన్పిస్తుండడం ప్రపంచదేశాలకు ఆందోళన కలిగిస్తోంది. హార్మూజ్ జలసంధిని తెరిచే విషయంలో ఇరాన్ పట్టువీడకపోవడం, చర్చలపై షరతులకు అమెరికా ఒప్పుకోకపోవడం, వేలాది మంది అమెరికా జవాన్లు పశ్చిమాసియాలో అడుగుపెడుతుండడం వంటి పరిణామాలు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య ప్రతిష్టంభన నెలకొంది. చర్చల విషయంలో ఇరుపక్షాలు తమ వైఖరి నుంచి ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. హార్మూజ్‌పై ఇరాన్ తన పట్టును మరింత బిగించింది. జలసంధి గుండా ప్రయాణించే విదేశీ నౌకల నుంచి దారి సుంకం(టోల్ ఫీజు) వసూలు చేస్తోంది. కనీసం రెండు నౌకలు చైనా కరెన్సీ యువాన్లలో ఇరాన్‌కు చెల్లింపులు చేసినట్లు స్థానిక వార్తా సంస్థలు వెల్లడించాయి. పార్లమెంట్‌లో ఆమోదం పొంది టోల్ వసూలును అధికారం చేయబోతున్నట్లు సమాచారం. నౌకలు క్షేమంగా జలసంధిని దాటాలంటే రుసుము చెల్లించక తప్పదని ఇరాన్ అధికారులు అంటున్నారు. హార్మూజ్‌లో ఇరాన్ టోల్ బూత్ తెరిచినట్లు ఆరు గల్ఫ్ అరబ్ దేశాల కూటమి అయిన గల్ఫ్ సహకార మండలి ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అల్--బుదైవీ నిర్ధారించారు. నౌకల నుంచి టోల్ వసూలు చేస్తే హార్మూజ్ నుంచి చమురు దిగుమతి చేసుకొనే దేశాల్లో ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### గల్ఫ్‌లో క్షిపణుల మోత

మరోవైపు యుద్ధం గురువారం 27వ రోజుకు చేరుకుంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా ఇతర నగరాలపై ఇజ్రాయెల్ సైన్యం క్షిపణుల వర్షం కురిపించింది. ఇరాన్‌సైతం ప్రతీకార దాడులు కొనసాగించింది. ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలే లక్ష్యంగా మిస్సైళ్లు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ సైనిక స్థావరాలకు కేంద్రమైన ఇస్ఫహాన్‌లో భారీగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. తమ దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డు కోర్(ఐఆర్‌జీసీ) నేవీ చీఫ్ అలీ రెజా తంగ్సిరి అంతమైనట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చిచెప్పారు. యుద్ధంలో ఉమ్మడి లక్ష్య సాధన విషయంలో అమెరికా, ఇజ్రాయెల్ మధ్య సమన్వయానికి ఈ ఆపరేషన్ మరో ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లోనూ శబ్దాలు వినిపించినట్లు స్థానికులు చెప్పారు. ఇజ్రాయెల్‌లోని నహరియా ఏరియాలో ఇరాన్ దాడుల్లో ఒకరు మరణించినట్లు తెలిసింది. మరో ఏడుగురు గాయపడినట్లు సమాచారం. ఇరాన్‌లోనూ మృతుల సంఖ్య పెరుగుతోంది. యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటిదాకా 1,900 మందికిపైగా మరణించినట్లు ఇరాన్ మంత్రి అలీ జఫారియన్ చెప్పారు. ఇజ్రాయెల్‌లో 18 మంది, లెబనాన్‌లో ముగ్గురు ఇజ్రాయెల్ జవాన్లు, 1,100 మంది సాధారణ ప్రజలు, గల్ఫ్ దేశాల్లో 13 మంది అమెరికా సైనికులు మృతిచెందారు. లెబనాన్‌లో హెజ్‌బొల్లా మిలిటెంట్లను ఖతం చేయడమే ధ్యేయంగా ఇజ్రాయెల్ తమ సైన్యాన్ని అక్కడికి తరలిస్తోంది.

### భారతీయుడు సహా ఇద్దరి బలి

అబుదాబీపై ఇరాన్ భారీగా క్షిపణులు ప్రయోగించింది. యూఏఈ గగనతల వ్యవస్థ వాటిని గాల్లోనే నిర్వీర్యం చేసే క్రమంలో విషాదం చోటుచేసుకుంది. క్షిపణుల శకలాలు నేలకూలి మంటలు చెలరేగడంతో ఒక భారతీయుడు సహా ఇద్దరు మరణించారు. మరో భారతీయు డు సహా ముగ్గురు గాయపడ్డారు. మృతిచెందిన రెండో వ్యక్తిని పాకిస్తాన్ జాతీయుడిగా గుర్తించారు. పశ్చిమాసియా యుద్ధంలో మృతుల సంఖ్య 11కు చేరుకుంది. 169 మంది గాయపడ్డారు. ఇరాన్ నుంచి ఎలాంటి ముప్పు ఎదురైనా తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు అబూ దాబీ రక్షణ శాఖ ప్రకటించింది.

### ఇరాన్‌లో 10 వేల టార్గెట్లపై దాడులు

ఇరాన్‌లో ఇప్పటిదాకా 10 వేలకుపైగా టార్గెట్లపై దాడులు చేసినట్లు అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ చీఫ్ బ్రాడ్ కూపర్ వెల్లడించారు. ఇజ్రాయెల్‌తో కలిసి మరిన్ని లక్ష్యాలపై గురి పెడతామని అన్నారు. కచ్చితత్వంతో కూడిన దాడులతో ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థపై పైచేయి సాధిస్తున్నామని చెప్పారు. ఇరాన్ నావికాదళంలో 92 శాతం భారీ నౌకలను ధ్వంసం చేశామని తెలిపారు. తాజా పరిణామాలను దృష్టిలో పెట్టుకొని అమెరికా తమ సైన్యాన్ని పశ్చిమాసియాకు తరలిస్తోంది. యూఎస్ఎస్ ట్రిపోలి సహా పలు నౌకలు పశ్చిమాసియా సమీపానికి చేరుకుంటున్నాయి. వీటిలో 2,500 మంది జవాన్లు ఉన్నారు. అలాగే 1,000 మంది పారాట్రూపర్లు కూడా రంగంలోకి దిగుతున్నారు.

### సంధానకర్తగా పని చేస్తున్నాం: పాక్

పశ్చిమాసియాలో సంక్షోభ పరిష్కారానికి చర్చలు, దౌత్య మార్గాలే శరణ్యమని పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ చెప్పారు. యుద్ధానికి తెరదించడమే లక్ష్యంగా అమెరికా, ఇరాన్ మధ్య తాము సంధానకర్తగా పని చేస్తున్నట్లు గురువారం తెలిపారు. ఒక దేశం సందేశాన్ని మరో దేశానికి చేరవేస్తున్నామని పేర్కొన్నారు. శాంతి సాధన విషయంలో తుర్కియే, ఈజిప్టు కూడా తమకు సహకరిస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం కోసం తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు.

### అంచెలంచెలుగా ఉన్నతస్థాయికి అలీ రెజా తంగ్సిరి మృతితో ఇరాన్‌కు భారీ నష్టం

జెరూసలేం: ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అత్యంత శక్తివంతమైన ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) నావికాదళం చీఫ్ అలీ రెజా తంగ్సిరి మృతిచెందారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కట్జ్ స్వయంగా ప్రకటించారు. ఇరాన్‌లోని తీరప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌లో వైమానిక దాడుల్లో తంగ్సిరితోపాటు ఐఆర్‌జీసీకి చెందిన ఇతర సీనియర్ నావల్ కమాండర్లు కూడా హతమైనట్లు తెలిపారు. అయితే, దీనిపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. హార్మూజ్ జలసంధి మూసివేతను తంగ్సిరి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అలాంటి కీలక అధికారి మృతిచెందడం ఇరాన్‌కు భారీ నష్టంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తంగ్సిరి దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లో 1962లో జన్మించారు. 1980వ దశకంలో ఇరాన్--ఇరాక్ యుద్ధంలో పాల్గొన్నారు. ఇరాన్ సైన్యంలో అంచెలంచెలుగా పైకి ఎదిగారు. 2010 నుంచి 2018దాకా ఐఆర్‌జీసీ నేవీ డిప్యూటీ కమాండర్‌గా పనిచేశారు. అనంతరం ఈ దళం అధినేతగా బాధ్యతలు చేపట్టారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడులు మొదలైన తర్వాత హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. అక్కడ విదేశీ నౌకల రాకపోకలను అడ్డుకుంటోంది. ఇదంతా తంగ్సిరి నేతృత్వంలోనే జరిగింది. ఇజ్రాయెలీలు యూదులని, అమెరికన్లు క్రైస్తవులని, వారు తమకు మిత్రులు కాదని మత గ్రంథం ఖురాన్ బోధిస్తోందని ఒక సందర్భంలో తంగ్సిరి వ్యాఖ్యానించారు. యుద్ధంలో ఇరాన్ కీలక నేతలు, అధికారులు ఒక్కొక్కరుగా మరణిస్తుండడం ఆ దేశానికి నష్టదాయకంగా పరిణమించింది. ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ, సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ, ఐఆర్‌జీసీ అధికార ప్రతినిధి అలీ మొహమ్మద్ నైనీ తదితరులు మృతిచెందిన సంగతి తెలిసిందే.

### తంగ్సిరి చేతులకు రక్తం అంటింది: నెతన్యాహు

అలీ రెజా తంగ్సిరి మృతిని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సైతం ధ్రువీకరించారు. ఈ మేరకు వీడియో స్టేట్‌మెంట్ విడుదల చేశారు. బుధవారం రాత్రి ఐఆర్‌జీసీ నేవీ కమాండర్ తంగ్సిరిని అంతం చేసినట్లు తెలిపారు. అతడి చేతులకు చాలా రక్తం అంటిందని, హార్మూజ్ జలసంధిని మూసివేయడానికి నాయకత్వం వహించింది కూడా అతడేనని తేల్చిచెప్పారు. ఇరాన్ నేతలు, అధికారులే లక్ష్యంగా దాడులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇరాన్ ఉగ్రవాద పాలనపై దాడులు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

### ఒప్పందం కోసం ఇరాన్ బతిమాలుతోంది: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 15 సూత్రాల కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్ రెండో మాటకు తావులేకుండా తిరస్కరించింది. దీనిపై ట్రంప్ గురువారం స్పందించారు. ఒప్పందంకోసం ఇరాన్ తమను బతిమాలుతోందని అన్నారు. చర్చల కోసం తాను ఒత్తిడి చేయడం లేదని చెప్పారు. యుద్ధాన్ని ముగించే ఒప్పందంపై జరిగే చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని టెహ్రాన్‌కు సూచించారు. ఇరాన్ ఒక బహుమతి ఇచ్చిందని ట్రంప్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ బహుమతి ఏమిటన్నది ఇప్పుడు బయటపెట్టారు. 10 చమురు నౌకలు హార్మూజ్ గుండా వెళ్లడానికి ఇరాన్ అనుమతి ఇచ్చిందని చెప్పారు. చర్చల విషయంలో ఇదొక సానుకూల ముందడుగు అని అభివరి?ణంచారు. అనుమతి పొందిన నౌకలు పాకిస్తాన్‌కు చెందినవిగా ట్రంప్ సంకేతాలిచ్చారు. తదుపరి సుప్రీంలీడర్‌గా ఉండాలంటూ ఇరాన్ తనను వేడుకుందని, అందుకు తిరస్కరించానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ పదవి తనకు ఇష్టం లేదన్నారు.

# ఘోర బస్సు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వారి స్వగ్రామాలకు జగిత్యాల నుంచి బయలుదేరారు.

మొత్తం 41 మందితో ఏపీలోని నెల్లూరు జిల్లా కనిగిరికి హరికృష్ణ ట్రావెల్స్ బస్సు బయలుదేరింది. గురువారం తెల్లవారుజామున 6, 6.30 ఏపీలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని పలకల క్వారీల వద్దకు బస్సు చేరుకుంది. ఆ సమయంలో చీమకుర్తి నుంచి కంకర లోడుతో వస్తున్న టిప్పర్‌ను పలకల క్వారీల మలుపు వద్ద బస్సు ఢీకొట్టింది. బస్సు నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో అది పేలి మంటలు వ్యాపించాయి. దీంతో రెండు వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయి. దీంతో నిద్ర నుంచి మేల్కొనేలోపే బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. చాలామంది ప్రయాణికులు కిటీకి అద్దాలు పగులగొట్టి బయటపడ్డారు. స్లీపర్ బస్సు కావడంతో బయటపడేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. మృతుల్లో ఎక్కువ మంది బస్సు వెనుక భాగంలో స్లీపర్ బెర్తులపై ఉన్నవాళ్లేనని తేలింది. మృతుల్లో 5 నెలల వయస్సున్న చిన్నారి ఉంది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 13 మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. జగిత్యాల నుంచి బయల్దేరిన వారిలో ఏడుగురు నిర్మల్ జిల్లా నుంచి వెళ్లిన ఒకరు మృతి చెందారు. రాంగ్ రూట్‌తోపాటు బస్సు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంబటి అనిల్, అంబటి అనిల్ కుమారుడు (5 నెలలు), బండారు పద్మ, ముత్తంగి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, ఉప్పు రమాదేవి, పొదిరి మహేంద్ర, ఎన్ ప్రభావతి, కత్తి జయరాములు, చిన్ని, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతి ఉన్నారు.

### ఎటు చూసినా మాంసపు ముద్దలే

ఘటనా స్థలంలో ప్రమాద దృశ్యాలు గుండెలు పగిలేలా ఉన్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మృతదేహాలను బస్సు నుంచి బయటకు తీయగా.. పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలుగా మారిన మృతదేహాలను చూసి రెస్క్యూ సిబ్బందితో సహా స్థానికులు గగుర్పాటుకు గురయ్యారు. ప్రమాదానికి ముందు బస్సును డ్రైవర్ యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేసినట్టు తెలిసింది. ఆ తర్వాత బయల్దేరిన కొద్దిసేపటికే ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగే సమయానికి గంట ముందు కూడా బస్సు ట్రబుల్ ఇచ్చిందని, దాంతో గంటసేపు బస్సును నిలిపివేసి రిపేర్లు చేశారని, ఆ తర్వాత ప్రయాణం మొదలైన కొద్దిసేపటికే ఈ ఘోరం జరిగినట్లు మార్కాపురం జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.

### బస్సు కండీషన్ బానే ఉంది: క్లీనర్

'ప్రమాద సమయంలో నిద్రపోతున్నానని, లేచి చూసేసరికి బస్సు మంటల్లో చిక్కుకున్నదని క్లీనర్ మహేంద్ర తెలిపారు. వాటిని చూసి తాను కిందకు దూకినట్టు చెప్పాడు. అయితే మంటల్ని నియంత్రించే సిలిండర్లు బస్సులో ఉన్నాయని, అప్పటికే మంటలు దట్టంగా వ్యాపించాయని చెప్పాడు. చాలామంది ప్రయాణికులు అద్దాలు పగలగొట్టి బయటపడ్డారని చెప్పాడు. బస్సుకండీషన్ బాగానే ఉందని మహేంద్ర తెలిపాడు. ఘటన జరిగిన సమయంలో బస్సు, టిప్పర్ రెండూ రాంగ్ రూట్లో ఉన్నాయని మార్కాపురం ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొట్టడం వల్ల మంటలు చెలరేగాయని చెప్పారు.

### కొడుకుని కాపాడి తల్లి మృతి

కనిగిరి మండలం తింగారెడ్డిపల్లికి చెందిన ఉప్పు రమాదేవి (45) కొడుకు మనోహర్‌తో కలిసి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామారావుపల్లెకు బతుకుదెరువు కోసం వచ్చింది. బస్సులో ఏపీలోని స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదానికి గురై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అందరికంటే ముందే బస్సులో మంటలు గమనించిన రమాదేవి ప్రమాద తీవ్రతను ముందే ఊహించి తన కొడుకు మనోహర్‌ను బస్సు కిటికీ నుంచి బలవంతంగా బయటకు తోసేసింది. అప్పటికే మంటలు తీవ్రమవ్వడం, పొగ అలుము కోవడంతో రమాదేవి బయటకు రాలేకపోయింది. బయటపడ్డ కుమారుడు తల్లిని కాపా డాలని ఆర్తనాదాలు చేసినా.. ఎవరూ లోపలికి వెళ్లలేకపోయారు. కన్న కొడుకు కళ్లెదుటే రమాదేవి బస్సులో చిక్కుకుని మంటల్లో కాలి బూడిదైంది. లక్ష్మణచందా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్టెలుపాడు మండలం అంకగోపాలపురం గ్రామానికి చెందిన పద్మ (35), వెంకట్రావు దంపతులు మూడు నెలల క్రితం బతుకుతెరువు కోసం నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలానికి వచ్చారు. ఇక్కడ కూలి పనులు చేసుకుంటున్నారు. వీరితోపాటు మనీ (37), వెంకటయ్య దంపతులతోపాటు వారి కుమారుడు రోహన్(10) వచ్చారు.

### ప్రమాదం అత్యంత విషాదకరం: ప్రధాని మోదీ
### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎంలు చంద్రబాబు, రేవంత్

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిజయజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల ఎక్స్‌గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందించనున్నట్లు తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం బి కే ఆర్

**కుత్బుల్లాపూర్, మార్చి 26 (ప్రజా తీర్పు)**

నియోజకవర్గంలోని 294 పోచంపల్లి కొల్తూరి ఐలమ్మ గండి మైసమ్మ 60 గజాలు ఇందిరమ్మ కాలనీ సాజిదా బేగం ,అశోక్ యాదవ్ ,296 ఎస్ దీప గాగిలాపూర్ పరిధికి చెందిన వారు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి సీఎం సహాయనిధి ( జవీ=ఖీ ) ద్వారా 60.000 చెక్కులు ఆర్థిక సాయం మంజూరు చేయించారు ఈ మంజూరు పత్రాలను 294 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 294 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ ర్ సాదు యాదవ్ నాచారం కృష్ణ మహేష్ ముదిరాజ్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ ను ముంపు గ్రామంగా ప్రకటించాలి

- కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి
- అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు/గంగాధర, మార్చి 26 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో నెలకొన్న తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ, దీనికి శాశ్వత పరిష్కారంగా కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కొండగట్టు పరిసర ప్రాంతాలతో పాటు సమీపంలోని జేఎన్టీయూ కళాశాల మరియు పలు గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా, చొప్పదండి మరియు వేములవాడ నియోజకవర్గాలకు కీలకమైన నారాయణపూర్ రిజర్వాయర్ అంశాన్ని ప్రస్తావించారు. రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేయడం వల్ల కట్ట కింద ఉన్న గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు పాములు, తేళ్లు వంటి విషకీటకాల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, బాధితులకు తగిన పరిహారం అందించాలని, అలాగే కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇక రామడుగు మండలంలోని మోతే రంగసాయిపల్లి, రుద్రారం గ్రామాల మధ్య రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు.

## శిశుమందిర్ లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 26)**

శ్రీ రాముని మహోన్నత గుణాలను స్మరించుకుంటూ, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టే సంకల్పంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీ రాముడు సత్యం, కర్తవ్యనిష్ఠ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రపంచానికి చూపించాడు. అదే విధంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం విద్యతో పాటు విలువలను బోధిస్తూ, సమాజానికి ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడంలో విశేష పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం పరిధిలో 176 పాఠశాలలు, 44 వేల మంది విద్యార్థులు, 2,600 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది, 5 లక్షలకు పైగా పూర్వ విద్యార్థులతో విశాలమైన విద్యా వృక్షంగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడుతోంది అని వక్త ఎలగందుల సత్యనారాయణ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం, శిశుమందిర్ పాఠశాలలు భవిష్యత్తులో కూడా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తాయని పాఠశాల ప్రధానాచార్యులు రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మెచినేని దేవేందర్ రావు, తాటి రాజేశ్వర్ రావు కొత్తూరి ముకుందం శ్రీరామోజు రవి గట్టు రాంప్రసాద్ ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంపు

దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ చమురు రిటైలింగ్ సంస్థ నయారా ఎనర్జీ గురువారం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా చమురు ధరల పెంపు తదితర కారణాల వల్ల గురువారం నుంచి లీటర్ పెట్రోల్‌కు రూ. 5, డీజిల్‌కు రూ. 3 పెంచింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడంతో చమురు మార్కెటింగ్ కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మన దేశంలో ఉన్న 1,02,075 పెట్రోల్ పంపులలో నయారా ఎనర్జీ 6,967 పంపులను నిర్వహిస్తున్నది. చమురు ధరల పెరుగుదలలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదిలీ చేయాలని నిర్ణయించింది.

## రామలోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి ..ప్రణవ్

- కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు.పట్టువస్త్రాల సమర్పణ.
- ఇల్లందకుంట ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రణవ్.
- రైస్ మిల్లర్లు,పారాబాయిల్డ్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.వారికి ధన్యవాదాలు తెలిపిన ప్రణవ్.
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.



**జమ్మికుంట, మార్చి 26 ప్రజాతీర్పు**

అపర భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలవపందిళ్ళ,త్రాగు నీటి వసతి కల్పించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్,ఆలయ ఈఓ సుధాకర్,చైర్మెన్ రామారావు, డైరెక్టర్లు,స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణానికి సుమారు లక్ష మంది హాజరవుతారనీ అంచనా వేశామనీ,జమ్మికుంట నుండి ఇల్లందకుంట వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు.జమ్మికుంట రైస్ మిల్లర్లు,కాటన్ మిల్లర్ల ఆధ్వర్యంలో ఉచిత మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణానికి మంత్రి పొన్నం హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.కళ్యాణానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ సంబంధించి పోలీసు శాఖ అధికారులు ఇప్పటికే మార్కింగ్ ఇచ్చారని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షుడు పెద్ది కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని భక్తులకు ప్రతి సంవత్సరం రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రజా దంత వైద్యశాలకు 13ఏళ్ళు

- గ్రామాల్లో 2 వేల ఉచిత వైద్య శిభిరాలు
- 50 వేల విలువ గల దంత కిట్స్ ఉచితంగా పంపిణి
- డాక్టర్. సృజన, డా.వనిత ల వెల్లడి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 26.**

జగిత్యాల జిల్లాలోనీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి గురువారం ఉచితంగా దంత వైద్య సేవలాందిస్తు ప్రజాధరణ పొందుతున్న జగిత్యాలలోని సృజన దంత వైద్యశాల 13 ఏళ్ళుపూర్తి చేసుకుంది.జగిత్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్.సృజన పేరున ఆసుపత్రి పెట్టుకుని ప్రతి గురువారం రోగులకు పీజు లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు మందులు ఉచితంగా అందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఈనెల 20 నుండి 26 వరకు ఆసుపత్రి 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారం రోజులపాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఉచితంగా దంత పరీక్షలు చేస్తూనే ?50వేల విలువ చేసే నోటి సంరక్షణకు అత్యవసరంగా వాడే వస్తువులను ( దంత కిట్స్ ) సృజన దంత ఆసుపత్రి సౌజన్యంతో డాక్టర్.నక్క వనిత తన సిబ్బంది పూజ లీనా లతో ఉచితంగా రోగులకు అందించి ప్రశంషాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వనిత గురువారం జగిత్యాలలో మాట్లాడుతూ ఆసుపత్రి స్థాపించినప్పటి నుండి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 2 వేల ఉచిత దంత వైద్య శిభిరాలు నిర్వహించి,ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు దంత సమస్యలపై ప్రజలకు అవగాహనా కల్పించినట్లు తెలిపారు. ఈనెల 20 నుండి వారం రోజుల పాటు ఆసుపత్రిలో వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించామని, మల్లన్నపేటలో ఉచిత దంత వైద్య శిభిరం ఏర్పాటు చేశామని, దంత సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ? 50 వేల విలువ చేసే దంత కిట్స్ ప్రజలకు అందించామని తెలిపారు.

నోటి సంరక్షణతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ఎప్పటిలాగే ప్రజల సహకారం ఉండాలని, మేము కూడా ప్రజలకు దంత సమస్యల గురించి అన్నీ విధాలుగా అవగాహనా కల్పిస్తామని డాక్టర్ వనిత భరోసా ఇచ్చారు.

## పాఠశాలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట, మార్చి 26 (ప్రజాతీర్పు)**



పాలకవీడు మండలంలో బొత్తలపాలెం గ్రామంలోని పీఎంశ్రీ ఎంపీపీస్ బొత్తలపాలెం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యా యులుగా, కలెక్టర్ గా టంగుటూరి భవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కడప అవంతిక, ఎంపీపీగా పోతుగంటి యామిని,ఎంపీడీఓ గా పాలకట్ల వర్షిత,మార్తా సాయిరాం,ఎమ్మార్వో గా నాగేల్లి జగన్, పోతుగంటి మను,మండల విద్యాశాఖ అధికారిగా బొమ్మకంటి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా షేక్ సన, పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ యెక్క ప్రతిభను ప్రదర్శించి చాలా చక్కగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమం వలన పిల్లలు లో వున్నా నీగుడమైన శక్తి బయటకు వస్తుందని, విద్యార్థులు తమ భవిష్యత్ లో ముందుకు వెళ్ళడానికి,మంచి స్థాయికి వెళ్ళడానికి ఇప్పుడు వారు చేసే రోల్ అనేది చాలా ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ అన్నారు.



## మార్కాపురంలో ఘోర బస్సు ప్రమాదం

**జగిత్యాల జిల్లా వాసులు ఇద్దరు మృతి**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) , మార్చి 26.**

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న ఘటనలో 10 మంది సజీవ దహనం కాగా అందులో జగిత్యాల జిల్లాకు చెందిన ఇద్దరున్నారు. గురువారం తెల్లవారుజామున ప్రైవేట్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 10 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. జగిత్యాల నుండీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ మీదుగా ప్రకాశం జిల్లా పామూరుకు సుమారు 40 మంది ప్రయాణికులతో ఒక ప్రైవేట్ బస్సు బయలుదేరింది. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని క్వారీల వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బస్సు డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా వ్యాపించిన మంటల్లో బస్సు, టిప్పర్ రెండూ చిక్కుకున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కొందరు ప్రయాణికులు బస్సు అద్దాలు పగలగొట్టుకుని బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే 10 మంది మాత్రం మంటల్లో చిక్కుకుని బయటకు రాలేక సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామారావుపల్లెకు చెందిన రమాదేవి, అయోధ్య గ్రామానికి చెందిన వెంకటేష్ లు మృతి చెందడంతో ఆగ్రామాల్లో విషాదం నెలకొంది.

ఈ ఘోర ప్రమాదంలో రాయికల్ మండలానికి చెందిన ఇద్దరు మృతి చెందడం పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ ఉత్సవ ఏర్పాట్లు

**ఏర్పాట్లు పరిశీలించిన గొల్లపెల్లి ఎస్ ఐ ఎం.కృష్ణ సాగర్ రెడ్డి**

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 26**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోని శ్రీ రామనవమి సందర్భంగా సీత సమేత శ్రీ కల్యాణ రామచంద్ర స్వామి దేవాలయం లో సీత రాములు కళ్యాణమహోత్సవ వేడుక లో భాగంగా స్వామి వారి పచ్చని పందిరి మిగతా కార్యక్రమాలు జరిపారు కాగా ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది భక్తులు హాజరు అవుతారు కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అని ఆలయ కమిటీ తగు ఏర్పాటు చేస్తుంది ఆ ఏర్పాట్లు పరిశీలించిన గొల్లపెల్లి ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి, కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి,బి జె పి నాయకులు కట్ట మహేష్,పి జె ఎ సి జగిత్యాల అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి,ముస్కు నారాయణ రెడ్డి,ముస్కు కొండల్ రెడ్డి,సీనియర్ నాయకులు అంకం భూమయ్య.సత్యనారాయణ సాతల లక్ష్మణ్, గంగాధర మధుసూదన్, బోనగిరి నాగరాజు,తడూరి వంశీ కృష్ణ,గడ్డం పొలాస గంగాధర్,ముందాం సురేష్ పాల్గొన్నారు

## విద్యార్థి దశనుండే ఆర్థిక క్రమశిక్షణ నేర్చుకోవడం అవసరం

**ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి**

**సూర్యాపేట మార్చి 26 (ప్రజాతీర్పు)**




హుజూర్ నగర్ పట్టణం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమం పై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్,మిరియాల అనుష సంయుక్తంగా మాట్లాడుతూ బడ్జెట్ అంటే ఏమిటి క్రెడిట్,డెబిట్, సేవింగ్ గురించి పిల్లలకు వివరించడం జరిగింది. పొదుపుని ఏ విధంగా చేయాలి,ఆదాయాన్ని ఏ విధంగా ఖర్చుచేయాలి అనే విషయాల మీద అవగాహన కల్పించారు.మన దగ్గర ఉన్న ఆదాయంలో మొదటగా పొదుపు చేసిన తరువాతనే ఖర్చు చేయాలని,అప్పుడే మన జీవితం ఆర్థిక ఇబ్బందులు లేకుండా,జీవితం సంతోషం గా ఉంటుందని పేర్కొన్నారు.ఈ విద్యార్థి దశ నుంచే పొదుపు గురించి అవగాహన చేసుకుని రేపటి భవిష్యత్తు తరానికి ఆర్థిక నిపుణులుగా మసులుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ జానీ, వెంకటయ్య, కర్నే వెంకటేశ్వరరావు, కె వి సత్యనారాయణ, జయమ్మ లావణ్య, ప్రియాంక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద కాలువలో గోదారమ్మ పరవళ్ళు

## ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

**రామడుగు/గంగాధర, మార్చి26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

చొప్పదండి నియోజకవర్గంలో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు నీరు అందిస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిలబెట్టుకున్నారు. ఆయన కృషితో వరద కాలువలో గోదారమ్మ పరవళ్ళు తొక్కింది. ఇటీవల రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, వరద కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి, వెంటనే అధికారులను ఆదేశించడంతో గురువారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేశారు. పొట్ట దశలో ఉన్న పంటలకు ఇది జీవం పోసినట్లయింది. కాలువ నిండుగా నీరు ప్రవహించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గంగాధర మండలం కొండన్నపల్లి, కురిక్యాల గ్రామాల మధ్య వరద కాలువ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున చేరుకుని గోదారమ్మకు పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలతో స్వాగతం పలుకుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సకాలంలో నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బీర్ల ఆనందం, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, కడారి హారిక కనకయ్య, గునుకొండ బాబు, లింగాల లింగయ్య, గుడి రజిని, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, దానే అనసూర్య ఒదేలు, లావణ్య తిరుపతి, బాబ లక్ష్మి, మధు, కవిత మల్లేశం, దుబ్బాసి బుచ్చయ్య, మేర్గ కొండయ్య, మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 112మంది మందు బాబులకు జరిమానాలు:సి.ఐ వీరప్రసాద్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 26**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 86 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 26 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానాలు విధిస్తూ వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ... ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శన

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 26:**

అగస్త్య ఫౌండేషన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా కా మూన్షాట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 59 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపిక కాగా అట్టి విద్యార్థుల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ గర్ల్స్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎం చరణ్ తేజ ,ఎస్ శివతేజ, ఎన్ రవితేజ , జీ మణిశంకర్ ,గైడ్ టీచర్ చక్రపాణి అరుంధతి, ఆధ్వర్యంలో గురువారం రోజున సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు ఈ పర్యటనలో వారు అంతరిక్ష పరిశోధన సాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రీహరికోటకు ఎంపికై స్పేస్ సెంటర్ సందర్శనకు వెళ్ళినందుకుగాను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి గారుజిల్లా సైన్స్ అధికారి దేవయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బన్నాజి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను గైడ్ టీచర్ ను అభినందించారు.



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు.. ఎస్సై, ఎండి ఆసిఫ్

**(ఎర్రోజు విష్ణు చారి, సిద్దిపేట, ప్రజా తీర్పు ప్రతినిధి) మార్చి 26**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని,తోర్నాల గ్రామ శివారులోని గల మోయే తుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ అక్రమ ధనార్జన చేస్తున్న నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన ఆరేపల్లి నరేష్ తండ్రి బీమయ్య వయస్సు -33 సం.రాలు ను పట్టుకొని టీఎస్-36-టీఏ-1554 నెంబర్ గల స్వరాజ్ ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎండి అసిఫ్ తెలిపారు, ఇక ముందు ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తు పట్టుబడిన, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు,,,, మద్దూరు పోలీసులు అక్రమ ఇసుక రవాణా జరగకుండా చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఎక్కడో కొన్ని సందర్భాల్లో ఆక్రమణ రవాణా, జరుగుతూనే ఉంది,,



## రిటైర్డ్ ఉద్యోగులకు అండగా ఉంటా

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 26.**

రాబోయే రోజుల్లో రిటైర్డ్ ఉద్యోగులకు అండగా ఉంటానని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగస్తులను బుధవారం కలిసి వారి సమస్యలను జీవన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగస్తులు మొదటి నుండి తనతో కలిసి ఉన్నారని, రాబోయే రోజుల్లో కూడా అండగా నిలవాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న సమయంలో కలవగానే నన్ను ఆదరించి నా గెలుపులో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ప్రతి సమస్య పైన శాసనమండలిలో నా గొంతును వినిపించాననీ చెప్పారు. ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వం లో ఉండి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పైన మాట్లాడానని, రాబోయే రోజులలో కూడా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులు ప్రభాకర్ రావు, ఎన్నం రాంరెడ్డి, చంద్ర శేఖర్, తదితరులున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మార్చి 26 ( ప్రజా తీర్పు ):**

జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ 1 నుండి 100% ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో



నమోదు చేయించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గండిపల్లి రాజు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి

- క్రాంతి కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా ఆధ్యాత్మిక వేడుకకు సిద్ధం.
- "అందరూ బాగుండాలి" సంకల్పంతో ముందుకు గండిపల్లి రాజు, ఘనంగా కళ్యాణం.

**బోడుప్పల్, మార్చ్ 26 (ప్రజాతీర్పు)**



చెంగిచెర్ల క్రాంతి కాలనీ రోడ్ నెంబర్ 04లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తి వాతావరణం నెలకొనబోతోంది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గండిపల్లి రాజు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి ఘనంగా ఏర్పాటు చేయబడుతోంది. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడేలా ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గండిపల్లి రాజు మాట్లాడుతూ, "అందరూ బాగుండాలి,అందులో మనం ఉండాలి" అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించబడనున్నాయి. భక్తులకు అన్నప్రసాదం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు.ఈ మహోత్సవం చెంగిచెర్ల ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలవనుంది.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు నిండుగా ఉన్నాయి- ప్రజలు వదంతులను నమ్మవద్దు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 26.**



26.03.2026 రోజున జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (ఎల్ పి జి ) కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా వ్యవస్థ ఎక్కడా ఆగిపోలేదని. జిల్లా అవసరాలకు మించి నిల్వలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు భయాందోళనలతో ఒక్కసారిగా బంకులకు రావడంతో సాధారణం కంటే 3 రెట్లు విక్రయాలు పెరిగాయని దీనివల్ల కొన్ని చోట్ల తాత్కాలికంగా 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయి తప్ప, ఇంధన కొరత లేదు. పెట్రోల్, డీజిల్ను డబ్బాలు లేదా పి ఈ ఎస్ ఓ నిబంధనల ప్రకారం నేరం. ఇది అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. బ్లాక్ మార్కెట్ కు పాల్పడినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### ప్రజలకు జిల్లా కలెక్టర్ విన్నపం...

సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మకండి. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, అత్యవసర సేవలు (అంబులెన్సులు), డాక్టర్లు, రైతులు మరియు సరుకు రవాణా వాహనాలకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని ఇంధన సరఫరాలో ఎలాంటి లోపం లేదని తెలిపినారు. పౌరసరఫరాల శాఖ మరియు పోలీసు శాఖల సమన్వయంతో పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు.



## జమ్మికుంట బాలికల పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

### జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట మార్చి 26 ప్రజాతీర్పు**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వారి ప్రతిభను అభినందించారు భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్స హించాలని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు పాఠశాల అభివృద్ధికి మున్సిపల్ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళల అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగూరి సురేష్,ప్రధానోపాధ్యాలు, సుధాకర్,అధ్యాపకులు మరియు కందాల రాము, గడ్డం దీక్షిత్ పాల్గొన్నారు.



## సిద్దిపేట బార్ కౌన్సిల్ ఎన్నికలు..

### అధ్యక్షుడుగా రమేష్ బాబు ఘన విజయం.

**సిద్దిపేట మార్చి 26 (ప్రజా తీర్పు)**

: సిద్దిపేట బార్ కౌన్సిల్ ఎన్నికలు గురువారం సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగాయి. సిద్దిపేట బార్ కౌన్సిల్ లో మొత్తం 205 మంది సభ్యులు ఉండగా, గురువారం జరిగిన ఎన్నికల్లో 203 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో రమేష్ బాబు కు 106 ఓట్లు, ప్రత్యర్థి అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు సి హెచ్ జనార్ధన్ రెడ్డికి 96 ఓట్లు పోలయ్యాయి. రమేష్ బాబు 10 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించారు. రమేష్ బాబు ప్యానెల్ సభ్యులు న్యాయవాదులు పిన్న రాములు, శివాజీ, జి రామకృష్ణ, మణి, వెంకన్న ఉన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 26**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని, ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సి.ఎస్.ఆర్. నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని, ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం గ్రాంట్లు కాకుండా 26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుతారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని, ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

**మెదక్, మార్చి 26 ( ప్రజా తీర్పు ):**



మెదక్: జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు. అదేవిధంగా, ఈ మేరకు పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందిస్తామని ఎస్పీ తెలిపారు.



## కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి

● ఘనంగా సాగిన ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం

● కనులారా తిలకించిన భక్తజనం

**పాపన్నపేట/మెదక్, మార్చి 26: ( ప్రజా తీర్పు ):**

మండల కేంద్రం పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం మహా సుదర్శన యాగం, అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై పుణ్యావాచనం, నవగ్రహ వాస్తు ఆరాధన, పూర్వక మహా సుదర్శన యాగం అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ తంతును కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో సరిపడా ఇంధన నిల్వలలు

● అవసరానికి మించి నిల్వ చేయొద్దు :

● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చ్ 26**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని ఎలాంటి కొరత లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు,వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నింపిం చుకుంటున్నారని తెలిపారు. దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం,కలుగుతున్నదని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధి లోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు.ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమా చారాన్ని పంచుకోవడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## నేత్ర శరీర అవయవ దానం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్




**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 26**

నేత్ర శరీర అవయవ దానం పై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో ప్రభుత్వ శాఖ అధికారులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో కలిసి అవగాహన కార్యక్రమం. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి కాంటా చౌరస్తా వరకు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం మానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జండా ఊపి ఘనంగా ప్రారంభించారు బెల్లంపల్లి నియోజకవర్గం లో నేత్ర శరీర అవయవ దానాల పట్ల అవగాహన కల్పిస్తున్న జనహిత సేవాసమితి సభ్యులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ప్రజల్లో మరింత అవగాహన తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని అందుకు నా వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్, వైస్ చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 26**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అధికారులతో కలిసి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు, ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రజల సహకారంతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

● మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

● ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్, మార్చి 26 ( ప్రజా తీర్పు):**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మెదక్ టౌన్ పరిధిలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో 'ూతీతీఅజవ 'ూశ్రీఅజవ' మూడో విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ప్యూసీ (్రఖజ) వంటి అవసరమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. చిన్నారులు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ ఇన్స్పెక్టర్ మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగ్,రాజగురు, సుకదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా CITU రక్తదాన శిబిరం

రిటైర్డ్ టీచర్ కొండల్ రెడ్డి చే ప్రారంభం...

**మెదక్, మార్చి 26 (ప్రజా తీర్పు ):**



స్వాతంత్ర్య ఉద్యమ అమరవీరులు భగత్ సింగ్, రాజగురు సుకదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా సి. ఐ.టి.యూ , వ్యవసాయ కార్మిక సంఘం,ఎస్.ఎఫ్. ఐ, డి. వై.ఎఫ్. ఐ సంఘాల ఆధ్వర్యంలో మెదక్ కేవల్ కిషన్ భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరాన్ని రిటైర్డ్ టీచర్ కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్, రాజగురు సుకదేవ్ ల స్ఫూర్తిగా పెట్టుబడి దారి వ్యవస్థను, సామ్రాజ్యవాద దోపిడీని ఎదిరించడానికి నడుము బిగించాల్సిన అవసరం ఉందని అన్నారు.23 సంవత్సరాల అతి చిన్న వయస్సులో భగత్ సింగ్ దేశం కోసం ఉరికంబం ఎక్కారని కొనియాడారు.12 సంవత్సరాల వయస్సు లోనే భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆకర్షితుడు అయి అనాడే బ్రిటీష్ సామ్రాజ్యవాద దోపిడి తో పాటు దేశంలోని పెట్టుబడిదారి వ్యవస్త ను, సామాజిక దోపిడీని ఎదిరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారని అన్నారు.నేడు భారత దేశంలో కూడ సామాజిక ,ఆర్థిక దోపిడే బ్రిటిష్ కాలం మాదిరిగానే కొనసాగుతుందని అన్నారు.నాడు బిటిష్ వ్యతిరేక పోరాటంలో కీలక సమయాల్లో స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల్లో కొందరు బ్రిటిష్ అనుకూల వైఖరి తీసుకోగా నాడు భగత్ సింగ్ లాంటి నాయకులు ఆ పద్ధతులను విభేదించి పోరాడినారన్నారు.నేడు కూడా దేశంలో పరిపాలకులు సామ్రాజ్యవాదంతో రాజీ వైఖరి అవలంబిస్తున్నందున నేటి యువత, ప్రజానీకం సామ్రాజ్య వాదాన్ని ఎదిరించే పోరాటం నడాపాల్సిన అవసరం ఉందన్నారు.నేడు ప్రపంచంలో సామ్రాజ్య వాద కాంక్ష తో కొనసాగుతున్న యుద్ధం వల్ల మన దేశంలో గ్యాస్ కొరత, పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడిందన్నారు.దీని ప్రభావం పిల్లల హాస్టల్స్, క్యాంటిన్స్, హోటల్స్ మూత పడే పరిస్తితి వచ్చిందన్నారు. ఈ సామ్రాజ్య వాద యుద్ధం ఇలానే కొనసాగితే నిత్యవసర సరుకుల కొరత, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభానికి దారి తీస్తుందన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాట అమరుల స్ఫూర్తిగా దేశంలో ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందని అన్నారు.అమరుల స్ఫూర్తిగా సి. ఐ.టి.యూ ఇతర ప్రజాసంఘాల ఈ రక్తదాన కార్యక్రమం ఎందరో పేదలకు ఉపయోగ పడుతుందని కొనియాడారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహించిన సంఘాలను, రక్త దాతలను కొండల్ రెడ్డి అభినందించారు..ఈ కార్యక్రమంలో సి. ఐ.టి.యూ జిల్లా కార్యదర్శి ఏ..మల్లేశం,కోశాధికారి కే.నరసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం, వివిధ సంఘాల నాయకులు గౌరయ్య, సంతోష్, గణేశ్వరెడ్డి, నరేందర్, కవిత, వెంకట్, పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిధి సిబ్బంది , డాక్టర్స్ పాల్గొన్నారు.

# పేదమహిళ తన కుమారుడిని చదివించుకునేందుకు బిక్షాటన

- దాతలు స్పందించి కుటుంబానికి సహాయం అందించాలని కోరిన రాపోలు నవీన్
- సామాజిక సేవకులు రాపోలు నవీన్ కుమార్

**సూర్యాపేట మార్చి 26 (ప్రజాతీర్పు)**



అమ్మా నీకు వందనం అని సామాజిక సేవకులు రాపోలు నవీన్ కుమార్ కొనియాడారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి దుద్దుల్ల అయ్యప్ప తల్లి అయిన దుద్దుల్ల నాగమ్మకు అభినందనపూర్వక సత్కారం జరిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుద్దుళ్ళ నాగమ్మ ఒక పేదమహిళ తన కుమారుడైన అయ్యప్పను చదివించుకునేందుకు ప్రతిరోజు గ్రామము నుండి నేరేడుచర్లకు వస్తుంది గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోయినప్పటికీ ఆటోలోనే ప్రతిరోజు వచ్చి కుమారుడిని చదివిస్తుందని, అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివిస్తోంది సాయంత్రం వరకు వీధుల్లో బిక్షాటన చేసి వచ్చిన చిల్లరడబ్బులతో జీవనం సాగిస్తోంది ఆటో కిరాయిలు కుటుంబ ఖర్చులు నానాటికి పెరుగుతుండడంతో కటికదరిద్రం అనుభవిస్తూ కూడా తనకుమారుడిని చదివించాలనే ఆమె పట్టుదల తపన ఆశయాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తూన్నారనీ ఆతల్లి పట్టుదలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని నవీన్ అన్నారు. సమాజంలోని దాతలు స్పందించి ఆ మాతృమూర్తి కుటుంబానికి తగు సహాయమందించి, దూరం నుండి వచ్చే ఇలాంటి పేద విద్యార్థుల సౌకర్యం కోసం వాహన సదుపాయాలు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థి తల్లి నాగమ్మ ప్రతిరోజుపాఠశాలకు విద్యార్థిని తీసుకుని రావడం, తీసుకువెళ్లడంపట్ల విద్యార్థి చదువు, భవిష్యత్తుపట్ల ఆమె అంకితభావం అభినందనీయమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు, క్రమశిక్షణ, భవిష్యత్తుకోసం నిబద్ధతతో కృషి చేయాలని నాగమ్మ లాంటి తల్లులు ఆదర్శనీయమని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్లకు 18000 స్థిర జీతం వేతనం నిర్ణయించాలి

**మెదక్, మర్చి 26 (ప్రజా తీర్పు ):**

ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం 18/ వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. గురువారం ఆశ యూనియన్ జిల్లా విస్తృత సమావేశం లో ఆయన మాట్లాడారు.ఆశ వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు 20 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్న ఇప్పటికీ ఫిక్స్ వేతనం నిర్ణయించలేదన్నారు. 2023 సెప్టెంబర్ మాసంలో 15 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం గానీ ప్రభుత్వాధికాలిచ్చిన హామిని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికిని ఆశాల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందుకు రావడం లేదని అన్నారు.ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే నర్సమ్మ మాట్లాడుతూ 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ 5వేల రూపయలు మట్టి ఖర్చులు ,రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు తదితర హామీలు నెరవేరలేదని విమర్శించారు.జనవరి , ఫిబ్రవరి రెండు నెలల భారతదేశాలను వెంటనే చెల్లించాలని అన్నారు. ఆశలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 రూపాయలు పారితోషికాలు వెంటనే అమలు చేయాలని. 2021 జులై నుండి పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి మరియు ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి శ్యామల,సావిత్రి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కే. హైమవతి

**(సిద్దిపేట మార్చి 26 (ప్రజా తీర్పు)**

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కే. హైమవతి బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో 10736 కోట్ల రూపాయల రుణాల లక్ష్యంగా నిర్ణయించగా 2025 డిసెంబర్ నాటికి 68%తో 7309 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని ఈ నెలాఖరులోగా 2025-26 లక్ష్యంలో మిగతా రుణాలను కూడా అందించాలని ఆదేశించారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆయా బ్యాంకుల రుణ నిల్వలు మరియు మార్కెట్ షేర్ ఆధారంగా బ్యాంకులవారీగా ఏప్రిల్ మాసంలో ప్రయారిటీ మరియు నాన్ ప్రయారిటీ అరుణ లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని వాటిని సాధించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ రుణ ప్రణాళిక 2025-26 సంవత్సరానికి రుణాల మంజూరు కొరకు ఏప్రిల్ 2 చివరి తేదీతో దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన ఇవ్వడం జరిగిందని సబ్సిడీతో అందించే ఆయా రుణాలను కూడా నిర్దిష్ట సమయంలో లబ్ధిదారులకు అందించాలని అన్నారు. ఇవే కాకుండా ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల రుణాలు, పరిశ్రమల శాఖ రుణాలు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు మెప్మా ద్వారా మహిళా సంఘాలకు అందించే రుణాలను, వ్యవసాయ రుణాలను నిర్దేశిత లక్ష్యం మేరకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, ఎల్డీఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఈడీఎస్సీ కార్పొరేషన్ విజయ్ భార్గవ్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- రూ . లక్ష జరిమానా విధించిన కోర్టు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్, మార్చి 26 (ప్రజా తీర్పు ):**



మహిళలు, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. తుప్రాన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు. తుప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడి పలుపడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్క ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన మెదక్ ఫాస్ట్ ట్రాక్ ాాజూూ కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిదని తెలిపారు. కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎసై గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడిఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



## ఇల్లందకుంట క్షేత్రంలో ముస్లిం సోదరి అరుదైన భక్తి

- రాముని సేవలో తవేద భాను.. పట్టు వస్త్రాలు, తలంబ్రాల సమర్పణ.
- మతసామరస్యానికి నిలువుటద్దం.

**జమ్మికుంట, మార్చి 26 ప్రజాతీర్పు**

ఆధ్యాత్మికతకు నిలయమైన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి క్షేత్రం నేడు అరుదైన మతసామరస్యానికి వేదికైంది. కులమతాల కతీతంగా భక్తికి హద్దులు లేవని నిరూపిస్తూ తవేద భాను అనే ముస్లిం సోదరి స్వామివారిపై తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నారు. భాను టైలర్స్ నిర్వాహకులు భక్తితో కుట్టిన పట్టు వస్త్రాలు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించిన తవేద భాను, వాటిని స్వయంగా తానే కుట్టడం ఇక్కడ విశేషం. ఎంతో నిష్టతో, భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలను సిద్ధం చేసి ఆలయ అధికారులకు అందజేశారు. కేవలం వస్త్రాలనే కాకుండా, కళ్యాణోత్సవానికి ఉపయోగపడే తలంబ్రాలను కూడా స్వయంగా తవేదా భాను, భాను టైలర్స్ నిర్వాహకులు చేతులు మీదుగా కలిపి తీసుకువచ్చి స్వామివారి పాదాల చెంత ఉంచారు.ప్రతి ఏటా సేవ చేస్తానన్న సంకల్పం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."రాములోరి సేవలో పాలుపంచుకోవడం నాకు ఎంతో తృప్తినిచ్చింది. మతాలు వేరైనా దైవం ఒక్కటే అన్న భావనతో ఈ వస్త్రాలను సమర్పించాను. దేవుడు కనుకరించి ఆలయ కమిటీ పెద్దలు అవకాశం కల్పిస్తే, ఇక నుండి ప్రతి సంవత్సరం ఇదే విధంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేస్తాను" అని తన మనసులోని మాటను చాటుకున్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంఆర్పీఎస్ నేత కొండ్రు యాదగిరి మాదిగకు నివాళులర్పించిన నాయకులు

**(వైయాదగిరి ప్రజా తీర్పురిపోర్టర్) మార్చి 26**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండ్రు యాదగిరి మాదిగ అకాల మరణంతో మరణించడం జరిగింది వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది గత 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించిన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమ నాయకుడు కొండ్రు యాదగిరి మాదిగ గారికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా పక్షాన నివాళులు అర్పించడం జరిగింది... మీ రావు గల్లా బాబు మాదిగ ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. నరుకుడు అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంబాలపల్లి భాష మాదిగ బోసు పల్లి భాస్కర్ మాదిగ కంబాలపల్లి సురేష్ మాదిగ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది

## వార్డు లో నూతన విధి దీపాలు ఏర్పాటు

- వార్డు అభివృద్ధి ధ్యేయంగా వల్లపుదాసు కృష్ణ ముందడుగు

**సూర్యాపేట, మార్చి 26 (ప్రజాతీర్పు)**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు నందు చాలా కాలంగా కరెంట్ సప్లయ్ లేక విధి దీపాలు లేని అంధకారం గా ఉన్న చోట్లు గుర్తించి హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారం తో కరెంట్ సంభాలు ఏర్పాటు చేయటం జరిగింది మరియు వార్డు లో విధి దీపాలు డ్రైవ్ ఏర్పాటు చేసి విధి దీపాలు లేని చోట నూతన విధి దీపాలు మరియు రానిచోట రిపేర్ నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లవేళలా వార్డు సమస్యల కోసం పోరాడుతు జనానికి అందుబాటులో ఉంటానాని వార్డు అభివృద్ధి యే ధ్యేయంగా ముందుకీ వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ సైదా,మాజీ వార్డు కౌన్సిలర్ వల్లపుదాస్ ఎల్లమ్మ వెంకటేశ్వర్లు,పొనుగుపాటి సత్యమయ్య,వల్లపుదాస్ వెంకటేశ్వర్లు,షేక్ రసూల్ మియా,షేక్ మీరా పాషా,ఉదారి శీను తదువురు పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు..ప్రణవ్..

- డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.
- త్వరలో సీఎంను కలుస్తా,శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.

**హుజురాబాద్ మార్చి 26 ప్రజాతీర్పు**

ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు.కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు.ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని,డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని,వివిధ కార్పొరేషన్,మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలు ఎదురవుతాయని అన్నారు.హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు.ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు.ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని,దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అతివేగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 26.**



రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రతి పౌరుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు, నాటికల ద్వారా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే నిబంధనలు, అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలను ప్రభావవంతంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది యమధర్మరాజు మరియు చిత్రగుప్తుడు వేషధారణలో ప్రదర్శించిన నాటిక. ఈ నాటికలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల జీవితాలను ప్రతిబింబిస్తూ, వారి నిర్లక్ష్యం ఎలా ప్రాణాంతక పరిణామాలకు దారితీసిందో హృద్యంగా చూపించారు. యమధర్మరాజు, చిత్రగుప్తుడు పాత్రల ద్వారా ప్రతి మనిషి తన చర్యలకు తానే బాధ్యత వహించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తూ, చిన్న పొరపాటు కూడా ఎంతటి పెద్ద నష్టానికి కారణమవుతుందో సందేశాత్మకంగా తెలియజేశారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించిన ఈ ప్రదర్శన అక్కడున్న విద్యార్థులు, ప్రజలను విశేషంగా ఆకట్టుకుని, రోడ్డు భద్రతపై లోతైన ఆలోచన కలిగించింది. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు సుధాకర్, కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు, ప్రజలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.



## విద్యుత్ సంస్థలో సమ్మె సైరన్

**పటాన్ చేరు, మార్చి 26 (ప్రజాతీర్పు ప్రతినిధి**

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది గురువారం పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జీూజ అధ్యక్షులు భూపాల్ రెడ్డి పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు.కార్మికులకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్మికుల బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ూు జవశ్రీఖుఝుతీ అసోసియేషన్ అధ్యక్షులు ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపారు అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ూూాజుదీ రూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోపి,సాయి గౌడ్, శ్రీకాంత్,శ్రీశైలం, విష్ణు, సర్వేశ్, సుధాకర్ రమేష్,శివ రవీందర్, లక్ష్మీబాయి, శివలిల పాల్గొన్నారు.



## అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

**పటాన్ చేరు, మార్చి 26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (జూ=) నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్ పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కంప్యూటర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రీ చక్ర సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని.. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు వేణుపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, సతీష్,రత్నం, కృష్ణ, బీసీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బిజెపి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 26**




నేషన్ ఫస్ట్ పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె , పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి, డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు , అగ్రరాజ్యాలు యుద్ధాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం , ప్రజల సంక్షేమం , అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని , ఆయా పార్టీలు ,మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్థంతో రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని , కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే , గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్ వై సునీల్ రావు వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి అధికార ప్రతినిధి ఊగేల సుధాకర్ పటేల్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి కుటాడి శ్రీనివాస్ విష్ణు వర్ధన్ ప్రశాంత్ స్వామి ఆంజనేయులు గంగసాని మునీన్దర్ దాసరి రాజి రెడ్డి పాల్గొన్నారు.

# సమాజం పై బాధ్యత తో ఎలా ఉండాలో ఆచరించి చూపిన ఆదర్శనీయుడు శ్రీరామ చంద్రుడు

- హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. "
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ...

**సిద్దిపేట, మార్చి 26 (ప్రజా తీర్పు)**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... సమాజం పై బాధ్యత తో ఎలా ఉండాలో ఆచరించి చూపిన ఆదర్శనీయుడు శ్రీరామ చంద్రుడని " హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. " శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి



ఒక్కరు ముందుకు నడవాలన్నారు.. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని... ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానాని అన్నారు.. కెసిఆర్ నాయకత్వం లో కాళేశ్వరం ప్రాజెక్టు తో మండు టెండల్లో మత్తళ్ళు దుంకాయన్నారు. . " నదులు, పర్వతాలు, సముద్రాలు ఉన్నన్ని రోజులు రామాయణం ఉంటుంది..రాముడు ఉంటాడని... అలాగే కెసిఆర్ ప్రభుత్వం లో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, చేసిన పనులు తెలంగాణ ఉన్నన్ని రోజులు ఉంటాయని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదన్నారు. కెసిఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచి సుభిక్షంగా వర్ధిల్లిందని, తెలంగాణ రాష్ట్రం కు ' గులాబీ జెండా కెసిఆర్ గారే శ్రీరామ రక్ష ' అని అభిలాషించారు.. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని.. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు..



## సంక్షేమ పథకాలన్నీ ఆడపడుచుల పేరుతోనే: కిచ్చెన్న

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కె.ఎల్.ఆర్ సహాపంక్తి భోజనం
- కందుకూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**(వైయాదగిరి మహేశ్వరం ప్రజాతీర్పు రిపోర్టర్) మార్చి26**

కందుకూరు మండలం కొత్తూరు, గఫూర్ నగర్, ముచ్చర్ల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

**ఇంటి ఇల్లాలి పేరుతోనే సంక్షేమాలు: కిచ్చెన్న**

సొంతింటి కలను నెరవేర్చుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ నేతలతో కలిసి గృహ ప్రవేశాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు కొత్తూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ సహా వార్డు సభ్యులు కేఎల్ఆర్. ను సన్మానించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతోనే ఇస్తున్నామని కేఎల్ఆర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సహా ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతికేలా... డ్వాక్రా రుణాలు, సోలార్ ప్లాంట్లు ఇలా మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు, ఎస్సీ,ఎస్టీ, బీసీ సెల్ నేతలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాలు, యూటీల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6. 30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ దారా ఆయన పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, తద్వారా భారత్‌పై దాని ప్రభావం, ముఖ్యంగా ఎల్పీజీ, చమురు సరఫరా కొరతకు సంబంధించిన అంశాలపై సీఎంలతో చర్చిస్తారు. ముఖ్యంగా వీటి సరఫరాలో కొరత కారణంగా రాబోయే రోజుల్లో ఎదురయ్యే గడ్డు పరిస్థితులపై, సన్నద్ధతా చర్యలపై ఈ సమావేశం దృష్టిపెడుతుంది. అంతేకాక సప్లయి చైన్స్, ఎనర్జీ భద్రత, విదేశాల్లో ఉంటున్న భారతీయల భద్రత తదితర అంశాలను కూడా ఇందులో చర్చిస్తారు. కాగా, కోడ్ ఆఫ్ కండక్ట్ కారణంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు ఈ సమావేశంలో పాల్గొనవు.



## ఆల్ఫోర్స్ వార్షికోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 26.**

జగిత్యాల పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్, ధారూర్‌లో ఆల్ఫోర్స్ ఈ–టెక్నో స్కూల్ (కృష్ణనగర్ ఁ విద్యానగర్) ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ,

"వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యములో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు వివిధ విద్యా సంస్థలకు దీటుగా తెలంగాణలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆల్ఫోర్స్ కీలక పాత్ర పోషిస్తోంది" అని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు రాణించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను అభినందిస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్.. చైర్మన్ పీఠంపై కేసరి శేషన్న

**హుజురాబాద్, మార్చి 26 (ప్రజా తీర్పు)**



హుజురాబాద్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది కేసరి శేషయ్య ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. కేసరి శేషయ్య గత ఐదు దశాబ్దాలుగా హుజురాబాద్ లో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఆయనకు సౌమ్యునిగా పేరు ఉంది. భారతీయ జనతా పార్టీలో మొదటి నుండి చురుకుగా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్తులతోనూ కలిసి పని చేశారు. నాడు ప్రసిద్ధ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల కమిటీ చైర్మన్గా కూడా సేవలు అందించారు. న్యాయవాద వృత్తిని వ్యాపారాత్మక ధోరణితో కాకుండా సేవ భావంతో నిర్వహిస్తారనే పేరు ఆయన తెచ్చుకున్నారు. సీనియర్ న్యాయవాదిని అధ్యక్షునిగా ఎన్నుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అధ్యక్షునిగా కేసరి శేషయ్య, ప్రధాన కార్యదర్శిగా జోష్ణ దేవి, ఉపాధ్యక్షుడిగా పిట్టల రాజేష్, సంయుక్త కార్యదర్శిగా లింగమూర్తి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా కళ్యాణ్, జూనియర్ కార్యవర్గ సభ్యురాలిగా యాస్మిన్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా జోజుల ప్రవీణ్ కుమార్, వెంకట్ కుమార్, కుమారస్వామి వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన కేసరి శేషయ్యతోపాటు నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు ప్రముఖులు అభినందించారు. బార్ అసోసియేషన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలందిస్తానని, కొత్త కార్యవర్గానికి న్యాయవాదులు అందరూ సహకరించాలని, బార్, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేసరి శేషయ్య స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

- గుమ్మడిదల మండలంలో ఎన్ఆర్ఇజిఎస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్ చేరు మార్చి 26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ.. నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, రామిరెడ్డిబావి, కానుకుంట గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులతో పాటు గ్రామాల మధ్య అనుసంధాన రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో సిఎస్ఆర్ నిధులు సైతం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు.



అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, షేక్ హుస్సేన్,

# ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనంతో సరఫరా

- ఇసుక కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇబ్బందులు రావద్దు.
- ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు ప్రతినిధి వేములవాడ) మార్చి 26**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చే నెల (ఏప్రిల్) ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా అవుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానంలి, ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఇబ్బందులు రావద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని, ఆయా ఇసుక రీచ్లను రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఇటుక ఇటుక బట్టీలు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోనే ఇసుక సరఫరా చేయాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా పెడతామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, నీటి పారుదల, భూగర్భ జల, అధికారులు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదంతా క్రికెట్ జాతర.. 2026-27 సీజన్ షెడ్యూల్ విడుదల

- 5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లు
- హైదరాబాద్‌లో ఒక వన్డే, టీ20



భారత క్రికెట్ అభిమానులకు ఈ ఏడాదంతా క్రికెట్ పండుగే. శనివారం నుంచి ఐపీఎల్ ఆరంభమవ్వాల్సి ఉండగా అది ముగిసిన (జూన్‌లో) తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లతోనూ ఏడాదంతా క్రికెట్ సందడి పంచడానికి బీసీసీఐ షెడ్యూల్ సిద్ధం చేసింది. వచ్చే సెప్టెంబర్ నుంచి మొదలుకాబోయే 2026-27 సీజన్‌లో టీమ్ఇండియా స్వదేశంలో 5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లతో అలరించనుంది. ఈ మేరకు బోర్డు 2026-27 హోం సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. జనవరి-మార్చి మధ్య జరుగబోయే ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో ఐదు టెస్టుల (నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్)కు గాను ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని బర్సపుర స్టేడియం (గువాహటి) ఆతిథ్యమివ్వనుండటం గమనార్హం. ఈ మైదానం నిరుడు భారత్, దక్షిణాఫ్రికా టెస్టుకు ఆతిథ్యమిచ్చినా మరో మ్యాచ్‌ను దక్కించుకోవడం గమనార్హం. ఇక టెస్టులకు ఆతిథ్యం దక్కకపోయినా హైదరాబాద్ అభిమానులు ఈ బిజీ షెడ్యూల్‌లో ఒక టీ20 (వెస్టిండీస్‌తో), ఒక వన్డే (జింబాబ్వేతో) మ్యాచ్ చూసే అవకాశం లభించింది. వన్డే వరల్డ్ కప్ దృష్ట్యా వన్డేలకు ఎక్కువ ప్రాధాన్యమున్న నేపథ్యంలో మొదట వెస్టిండీస్‌తో సెప్టెంబర్‌లో మూడు వన్డేలు, డిసెంబర్‌లో శ్రీలంకతో మూడు, జనవరిలో జింబాబ్వేతో మూడు వన్డేలు జరుగుతాయి. 2002 తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. వన్డేలు మాత్రమే ఆడుతున్న రోహిత్, కోహ్లీ ద్వయం అభిమానులకు ఇది శుభవార్తే.



## యూట్యూబ్?ను షేక్ చేస్తోన్న 'దివానా' మూవీ సాంగ్.. సింగర్ కార్తీక్ మళ్లీ అదరగొట్టాడుగా..

శుభం సినిమాతో హీరోగా అందరి దృష్టిని ఆకర్షించాడు యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హర్షిత్ రెడ్డి. ఇప్పుడు అతను ఒక డిఫరెంట్ లవ్ స్టోరీతో మన ముందుకు వస్తున్నాడు. 'దివానా' పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో స్నేహ మణిమేగలై హీరోయిన్ గా నటిస్తోంది. యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవానా'. శ్రీకాంత్ సంగిశెట్టి తెరరెక్కిస్తోన్న ఈ ప్రేమకథా చిత్రంలో స్నేహ మణిమేగలై హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే ఆమెకు మొదటి సినిమా కావడం విశేషం. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా దివానా సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి 'ఇది ప్రేమ' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. స్టార్ హీరోయిన్ సమంత చేతుల మీదుగా ఈ సాంగ్ ను రిలీజ్ చేయడం విశేషం. ఈ సందర్భంగా దివానా చిత్ర బృందానికి అభినందనలు తెలిపిన సమంత దివానా సినిమా సూపర్ హిట్ కావాలని ఆకాంక్షించింది. కాగా విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఇది ప్రేమ' సాంగ్ కు ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యూట్యూబ్ లో ఇప్పటికే ఈ పాటకు రెండు మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ప్రేమ గీతాలను అద్భుతంగా ఆలపించే సింగర్ కార్తీక్ తన మధురమైన గొంతుతో ఈ పాటను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లారని చెప్పవచ్చు.



## అందం అభినయంతో చిరునవ్వులో అనుష్క



## సైకో భర్తతో కన్నీళ్ల కాపురం.. భార్యతో బలవంతపు శృంగారం.. ఓటీటీలో ట్రెండ్ అవుతున్న సినిమా..

ఓటీటీలో డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందన్న సంగతి తెలిసిందే. హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ డ్రామాలు చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు డిజిటల్ ప్లాట్ ఫామ్ పై ఒక సినిమా మాత్రం అందరినీ ఆలోచించేలా చేస్తుంది. సైకో భర్తతో ఓ అమ్మాయి కన్నీళ్ల జీవితం కాన్సెప్ట్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలో హాట్ టాపిక్ గా మారింది. బాలీవుడ్ నటి దివ్య దత్తా ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ చిరాయ. ఇటీవల విడుదలైన ఈ హిందీ వెబ్ సిరీస్ ఇప్పుడు జియోహాట్‌స్టార్‌లో ట్రెండింగ్ లో దూసుకుపోతుంది. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భాషలలోనూ అందుబాటులో ఉంది.



## శిశుమందిర్ లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 26**

శ్రీ రాముని మహోన్నత గుణాలను స్మరించుకుంటూ, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టే సంకల్పంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీ రాముడు సత్యం, కర్తవ్యనిష్ఠ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రపంచానికి చూపించాడు. అదే విధంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం విద్యతో పాటు విలువలను బోధిస్తూ, సమాజానికి ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడంలో విశేష పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం పరిధిలో 176 పాఠశాలలు, 44 వేల మంది విద్యార్థులు, 2,600 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది, 5 లక్షలకు పైగా పూర్వ విద్యార్థులతో విశాలమైన విద్యా వృక్షంగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడుతోంది అని వక్త ఎలగందుల సత్యనారాయణ ఉద్ఘాటించారు.కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం, శిశుమందిర్ పాఠశాలలు భవిష్యత్తులో కూడా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తాయని పాఠశాల ప్రధానాచార్యులు రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మెచినేని దేవేందర్ రావు తాటి రాజేశ్వర్ రావు కొత్తూరి ముకుందం శ్రీరామోజు రవి గట్టు రాంప్రసాద్ ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ బుడిగజంగాల కాలనీలో.. నేడే సీతారామ కళ్యాణ మహోత్సవం

శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

**హుజురాబాద్, మార్చి 26 (ప్రజాతీర్పు)**



హుజురాబాద్ పట్టణంలోని 22 వ వార్డు బుడిగజంగాల కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. 22, 23 వార్డులతో పాటు ఇతర వీధుల నుండి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. వేసవి అయినందున భక్తులకు, మహిళలకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా షామియానాలు ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు పోరెడ్డి శంతన్ రెడ్డి తెలిపారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులు దాతలు ఎంతగానో ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం రామనామ స్మరణ మధ్య కన్నుల పండుగగా జరిగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేయాలని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ యువతకు డిజిటల్ భవిష్యత్తు

- ఏఐ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోండి
- ట్రైనర్ గజ్జెల అశోక్

**రామడుగు, మార్చి26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



గ్రామీణ యువతకు డిజిటల్ రంగంలో అవకాశాలను విస్తరించేందుకు తెలుగు ఏఐ క్యాంపస్ ఆధ్వర్యంలో 10 రోజుల ఉచిత డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు, తెలుగు ఏఐ క్యాంపస్ ఫౌండర్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ట్రైనర్ గజ్జెల అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఉపాధి అవకాశాలు ఆన్‌లైన్ వైపు వేగంగా మారుతున్న నేపథ్యంలో, ఈ శిక్షణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మార్కెటింగ్, గూగుల్ అడ్స్, కంటెంట్ క్రియేషన్, లీడ్ జనరేషన్ వంటి కీలక అంశాలను సులభమైన పద్ధతిలో బోధించనున్నారు. ఎలాంటి ఫీజు లేకుండా పూర్తిగా ఉచితంగా ఈ శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు డిజిటల్ నైపుణ్యాలను అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు సృష్టించడం మా ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా ఆదాయం పొందే మార్గాలను నేర్చుకోవచ్చు అని తెలిపారు. విద్యార్థులు, గృహిణులు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్, సేల్స్ మరియు మార్కెటింగ్ రంగాలకు చెందినవారు ఈ శిక్షణకు అర్హత గలవారని, ఆసక్తి గల వారు వెంటనే 9989237381 నంబర్ లో సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ మార్చి 31గా నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు కొత్త దిశలో మార్గదర్శనం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఐపీఎల్ రెండో షెడ్యూల్ విడుదల

ఏప్రిల్ 13 నుంచి మే 24 వరకు మ్యాచ్‌లు

ఐపీఎల్ రెండో దశ షెడ్యూల్ వచ్చేసింది. ఇప్పటికే తొలి దశ మ్యాచ్‌ల వివరాలు వెల్లడి కాగా, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మిగతా మ్యాచ్‌ల వేదికలు, తేదీలు విడుదలయ్యాయి. ఏప్రిల్ 13 నుంచి మొదలై మే 24వ తేదీ వరకు మ్యాచ్‌లు జరుగుతాయని బీసీసీఐ గురువారం అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈనెల 28 నుంచి ఏప్రిల్ 12 వరకు తొలి దశ మ్యాచ్‌లు జరుగనున్నాయి. చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్ 19వ సీజన్‌కు తెరలేవనుంది. 'లీగ్ రెండో దశలో మొత్తం 50 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరుగుతాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020